www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 7 నవంబర్ 2025
5
తిరుపతి

నేడు 'అక్టోబర్ విప్లవం..అనుభవాలు' సదస్సు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విఎస్ఆర్ రాక

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం తిరుపతికి రానున్నారు. 'అక్టోబర్ విప్లవ 108వ దినోత్సవం..అనుభవాలు' అంశంపై వేమన విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరగనుంది. ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఊహించని ఉప'ద్రవం'

రిజర్వాయర్ నుంచి గ్రామాలపైకి ముంచెత్తిన వరదనీరు

పాడి పశువుల కళేబరాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఆదిమూలం

రాయలచెరువుకు గండి

ఐదు గ్రామాలపై విరుచుకుపడిన వరద
పెద్దసంఖ్యలో పశుసంపద మృత్యువాత
పంటపొలాల్లో ఇసుక మేట
భారీగా ఆస్తినష్టం, ధ్వంసం
ఇళ్లల్లో మోకాలి లోతు బురద

ఊహించని ఉపద్రవం ఐదు గ్రామాలను ముంచెత్తింది.. రాయలచెరువు రిజర్వాయర్ ప్రమాదస్థాయికి చేరినా అధికారులు ఏమాత్రం అప్రమత్తం కాకపోవడంతో కట్ట తెగింది. వీధులన్నీ ఏరులై పారాయి. ఐదు గ్రామాలపై వరదనీరు విరుచుకుపడింది. ఇళ్లల్లో గొడ్డుగోదా, వస్తువులు, స్కూటర్లు అన్నీ వరదనీటిలో కొట్టుకుపోయి కాళంగి రిజర్వాయర్‌లో తేలాయి.. ఇదే ఉపద్రవం అర్ధరాత్రి వాటిల్లినా, ఉదయం స్కూలు జరుగుతున్నప్పుడు జరిగినా ఊహించుకుంటేనే భయమేస్తుందని గ్రామస్తులు విలవిలలాడుతున్నారు. తమను కోలుకోలేని దెబ్బతీసిందని పాడి రైతులు వాపోతున్నారు. కోడికూయకనే ఊహించని రీతిన ఉప్పెన తమ గ్రామాలను ముంచెత్తడంతో ఒక్కసారిగా గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు. కరెంట్ స్తంభాలు సైతం పడిపోవడంతో ఆయా గ్రామాలన్నీ ప్రస్తుతం అంధకారంలో ఉన్నాయి. ఇళ్లల్లోకి మనిషి లోతు నీరు రావడంతో కనిపించిన మిద్దెలు ఎక్కి తమ ప్రాణాలనైతే కాపాడుకోగలిగాం కానీ, పెద్దఎత్తున ఆస్తి నష్టం వాటిల్లిందని కన్నీరుమున్నీరయ్యారు.

ట్రాక్టర్లలో పశువుల కళేబరాలు తరలిస్తూ...

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/ కేవీబీపురం

గురువారం తెల్లవారుజామున తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఓల్లూరు సమీపంలోని రాయల చెరువు రిజర్వాయర్ కట్టకు గండిపడ్డ సంఘటనకు నిలువెత్తు సాక్ష్యాలివి. వివరాల్లోకి పోతే.. రాయల చెరువుకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీగా వరద నీరు చేరింది. రిజర్వాయర్ సామర్థ్యం సుమారు ఒక టీఎంసీ కాగా ఆ స్థాయికి నీటి నిల్వలు చేరాయి. అయితే గత పదేళ్లుగా చెరువు బలోపేతం చేయకపోవడంతో గురువారం తెల్లవారుజామున రిజర్వాయర్ కట్టకు గండిపడి చెరువులో నీరు పూర్తిగా లోతట్టు ప్రాంతంలోకి వెళ్లిపోయింది. ఈ క్రమంలో పాతపాలెం, పాతపాలెం దళితవాడ, పాతపాలెం అరుంధతివాడ, కళత్తూరు, కళత్తూరు హరిజనవాడ గ్రామాలు పూర్తిగా జల ప్రళయంలో చిక్కుకున్నాయి. వరద నీరు వీధుల్లో పోటెత్తడంతో బయట కట్టేసిన ఆవులు, గేదెలు, పాకల్లో ఉన్న మేకలు గొర్రెలు కొట్టుకుపోయాయి. అదేవిధంగా వ్యవసాయ ట్రాక్టర్లు, మోటారు బైకులు, ఆటోలు సైతం వరద ప్రవాహంలో కొట్టుకుపోవడం గమనార్హం. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇళ్లల్లోకి భారీ ఎత్తున వరద నీరు, బురద చేరింది. వేలాది ఎకరాల్లో ఇసుక, బురద మేటలు ఏర్పడ్డాయి. ఈ ఐదు గ్రామాల్లో ఉన్న బీడీ కార్మికులు, మత్స్యకారుల ఇళ్లలోంచి బీడీ తయారీ సామగ్రి, వలలు కొట్టుకొని పోయాయి. ఆస్తి నష్టం కోట్లలో ఉంటుందని బాధితులు వాపోయారు.

కాళంగి రిజర్వాయర్‌లోకి వరదనీరు

రాయలచెరువుకు గండితో ఖాళీ అయిన రిజర్వాయర్ నీరు పాతపాలెం, పాతపాలెం దళితవాడ, పాతపాలెం అరుంధతివాడ, కళత్తూరు, కళత్తూరు హరిజనవాడలను ముంచెత్తి ఆపై గాజుల కండ్రిగ ఏటిగుండా కాళంగి రిజర్వాయర్ కు చేరింది. దీంతో కాళంగి రిజర్వాయర్ లో నీటి నిల్వలు ప్రమాద స్థాయికి చేరడంతో అధికారులు గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదిలారు. ముంపు గ్రామాల నుంచి వరదలో కొట్టుకొచ్చిన పశువులు, మేకల కళేబరాలు కాళంగి జలాశయంలో కనిపించినట్లుగా అక్కడి గ్రామస్తులు తెలిపారు.

సహాయక చర్యలు ముమ్మరం:

రాయలచెరువుకు గండి పడ్డ సంగతి తెలుసుకున్న అధికార యంత్రాంగం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టింది. ముందుగా తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి ఎన్డీఆర్ఎఫ్ బందాలతో కలిసి మునక గ్రామాల్లో పర్యటించారు. బురద, వరద నీటిని తొలగించే ప్రయత్నం చేశారు. బాధితులకు ఆహార పొట్లాలు అందజేశారు. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి నేరుగా కేవీబీ పురం చేరుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సహాయక చర్యలు పర్యవేక్షించారు. ఆస్తి ప్రాణనష్టాలను అంచనా వేయాలని అధికారులు ఆదేశించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కూడా మునక గ్రామాలను పరిశీలించారు.

కుటుంబానికి లక్ష సాయం అందించాలి: వ్య.కా.సం

రాయల చెరువు ఘటనలో మునకకు గురైన పాతపాలెం, పాతపాలెం దళితవాడ, పాతపాలెం అరుంధతివాడ, కళత్తూరు, కళత్తూరు హరిజనవాడలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ పరిశీలించారు. ఊహించని వరద మిగిల్చిన నష్టాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామాల్లో పాడి రైతులు, రైతులు, బీడీ కార్మికులు, మత్స్యకారులు అధికంగా ఉన్నారని చెప్పారు. వీరంతా భారీ స్థాయిలో ఆస్తులు కోల్పోయారని వాపోయారు. ఆవుకు రూ. 50 వేలు, బర్రెకు రూ. 60 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన వారికి ఎకరాకు రూ.50వేలివ్వాలన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. లక్షా అందించాలని విజ్ఞప్తి చేశారు. నీరు-చెట్టులో జరిగిన అవినీతి కారణంగానే నేడు రాయలచెరువుకు గండి పడిందని జనార్ధన్ ఆరోపించారు. ముంపు ప్రాంతాలను పరిశీలించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు, మండల నాయకులు బాలయ్య, లక్ష్మయ్య ఉన్నారు. ఒక టిఎంసి సామర్థ్యంతో 1800 ఎకరాలకు సాగునీరు అందించే రిజర్వాయర్ కట్ట తెగడంతో చుక్క నీరు నిలవకుండా పోయిందన్నారు.

కాళంగి గేట్లు ఎత్తివేత

బుచ్చినాయుడు కండ్రిగ : కాళంగి రిజర్వాయర్ గేట్లు ఎత్తడంతో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు వేణుగోపాలపురం, ఆలత్తూరు, కాళంగి ఏరు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీదేవి, ఎంపిడిఒ వెంకటరత్నమ్మ హెచ్చరించారు. ఉదయం నుంచి గ్రామాలను పర్యవేక్షిస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా ఉన్నారు. గ్రామాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పునరావాస కేంద్రాలకు తరలించాలని సర్పంచులను ఆదేశించారు. రాత్రుల్లో ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.
- కాళంగి నదిని ఆనుకుని ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాయుడుపేట డిఎస్‌పి చెంచుబాబు సూచించారు. గురువారం మండల పరిధిలోని కాళంగి బ్రిడ్జిని పరిశీలించారు. దొరవారిసత్రం మండలంలోని తనయాలి, వేటగిరిపాలెం, బురదమాడుగ్గు, తూర్పుకండ్రిగ గ్రామాలకు ప్రమాదం ఉందని, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎస్ఐ అజయ్‌కుమార్ వీరివెంట ఉన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం బృందం

కళ్ళముందే కొట్టుకుపోయాయి: వెంకటేష్, కళత్తూరు

ఉన్నట్టుండి ఉప్పెనలా వచ్చిన వరదలో మా కుటుంబానికి చెందిన 46 ఆవులు కళ్లెదుటే గల్లంతయ్యాయి. వాటిలో నాలుగు ఆవులు గ్రామంలోనే మతి చెంది కనిపించాయి. తక్కిన ఆవుల ఆచూకీ తెలియలేదు. గ్రామంలో సుమారు 2 వేల వరకు ఆవులు ఉండగా, ఎన్ని ప్రాణాలతో ఉన్నాయో తెలియడం లేదు.

ఊరు నాశనమైంది: రమేష్, కళత్తూరు దళితవాడ

రాయల చెరువుకు పడిన గండితో నీరు మొత్తం ఊరిని ముంచెత్తింది. ఇళ్లల్లోకి మనుషులు మునిగిపోయేంత నీరు చేరింది. నాకు సంబంధించిన మేకలు, ఓ ఆవు, ఆటో వరదలో కొట్టుకుపోయింది. చూస్తుండగానే ఊరంతా నాశనం అయ్యింది. మా కుటుంబాల్లో కన్నీళ్లు, వరద నీళ్లు తప్ప ఇంకేమీ మిగల్లేదు.

ఇళ్లు మునిగిపోయి బురద పేరుకుపోయి...

విద్యుత్ స్తంభం వద్ద తీగల మధ్యలో వంగి వస్తున్న ఎస్పీ

ఆస్టర్ నారాయణాద్రిలో హిపెక్ శస్త్రచికిత్స సక్సెస్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో అరుదైన వైద్య విజయం నమోదైంది. 72 ఏళ్ల ఓ మహిళకు ఓవరియన్ క్యాన్సర్ కారణంగా ప్రాణాపాయం ఏర్పడగా, ఆస్టర్ నారాయణాద్రి వైద్య బందం హిపెక్ (హైపరథెరమిక్ ఇంట్రాపెరితోనేల్ కిమోథెరపీ) అనే ఆధునిక శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించినట్లు ఆ ఆసుపత్రి సిఓఓ డాక్టర్ శ్రీధర్ ముని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి సమీపంలోని వేమూరుకు చెందిన ఎల్లమ్మ కడుపులో కేన్సర్ గడ్డతో బాధపడుతూ తమ వద్దకు వచ్చిందన్నారు. ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రి వైద్యులు సవాలుగా తీసుకొని హీపెక్ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ "హిపెక్ సర్జరీలను 'మదర్ సర్జరీ ' అని పిలుస్తారని, రాయలసీమ ప్రజలకు మెట్రో స్థాయి చికిత్స అందుబాటులోకి వచ్చిందని అన్నారు. అన్నారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సాయికష్ణ రెడ్డి మాట్లాడుతూ హిపెక్ అనేది అత్యాధునిక క్యాన్సర్ చికిత్సా పద్ధతన్నారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.వి. ప్రసాద్, డాక్టర్ పి. ప్రతిమ, డాక్టర్ శ్రీకాంత్, ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

'నరువీ'లో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స సక్సెస్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఆంధ్రప్రదేశ్ నెల్లూరుకు చెందిన 64 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తికి కాలేయం పూర్తిగా పనిచేయక ప్రాణాపాయ స్థితిలో తమిళనాడు రాష్ట్రం వేలూరులోని నరువి హాస్పిటల్‌కు రాగా వైద్యులు అతని పరిస్థితిని సమీక్షించి శస్త్ర చికిత్స విజయవంతంగా చేసి ప్రాణాలు నిలబెట్టారని హాస్పిటల్ చైర్మన్ జీవి సంపత్ తెలిపారు. ఈ శస్త్ర చికిత్సతో నరువి హాస్పిటల్ ఒక మైలురాయిని అధిగమించిందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జీవి సంపత్ మాట్లాడుతూ కాలేయం దెబ్బతిన్న వ్యక్తికి హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఇంటెస్టినల్ సర్జరీ విభాగం వైద్యులు పరీక్షించగా కాలేయం పూర్తిగా పనిచేయడం లేదని గుర్తించారన్నారు. అతనికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని, " ట్రాన్స్‌టాన్ " అనే తమిళనాడు ప్రభుత్వ అవయవ దాన నియంత్రణ సంస్థలో అవయవ మార్పిడి శస్త్రచికిత్స చేయడానికి లైసెన్స్ పొందిన నరువీ హాస్పిటల్, ఆ సంస్థ ద్వారా అవయవాలను పొందేందుకు నమోదు చేసుకుందన్నారు. ఈ క్రమంలో చెన్నైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 24 ఏళ్ల యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యారని, అతని కుటుంబ సభ్యులు యువకుడి అవయవాలను దానం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుసుకొని ఆ యువకుడి కాలయాన్ని ట్రాన్స్ టౌన్ ద్వారా నర్వి హాస్పిటల్ కు తరలించి 64 ఏళ్ల వద్ధుడికి విజయవంతంగా అమర్చడం జరిగిందన్నారు. నరువీ హాస్పిటల్‌లో కాలేయ మార్పిడి కోసం శస్త్రచికిత్స బృందం 12 మంది వైద్యుల బృందం డాక్టర్ సునీల్, డాక్టర్ భరత్ నేతత్వంలో శస్త్ర చికిత్సను పూర్తి చేశారన్నారు. 21 రోజులపాటు వృద్ధుడిని ఐసీయూలో ఉంచి వైద్య సేవలను అందించారన్నారు. 6 నెలల తరువాత వృద్ధుడు రోజువారి పనులు చేసుకోవచ్చని సూచించామన్నారు. అవయవ దానం, మార్పిడి 'ట్రాన్స్‌టాన్' ద్వారా మొదటిసారిగా నరువీ హాస్పిటల్‌లో కాలేయ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.

రేపు తిరుపతికి పవన్‌కల్యాణ్ రాక

గోదాముల్లో ఎర్రచందనం నిల్వలపై సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ శుక్రవారం తిరుపతికి రానున్నారు. ఉదయం 9 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టులో బయల్దేరి తిరుపతి ఎయిర్‌పోర్టులో 10 గంటలకు చేరుకుంటారు. అక్కడనుంచి నేరుగా రోడ్డు మార్గంలో మామండూరు ఫారెస్టు ఏరియాకు వెళతారు. మామండూరు, మంగళంలో ఏర్పాటు చేసిన ఎర్రచందనం గోదామును పరిశీలిస్తారు. అక్కడనుంచి మధ్యాహ్నం 1.45 గంటలకు తాజ్ హోటల్‌కు చేరుకుంటారు. భోజనం అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 5.20 గంటలకు తిరుపతి ఎయిర్‌పోర్టు చేరుకుని తిరిగి గన్నవరం వెళతారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్‌పి. సుబ్బరాయుడు ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను గురువారం సమీక్షించారు.

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టిటిడి ఈవో సమీక్ష

ప్రజాశక్తి -తిరుమల

రాష్టపతి ద్రౌపది ముర్ము ఈనెల 21వ తేదీన తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్టపతి ముందుగా నవంబరు 20న తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం 21న రాష్టపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాష్టపతి పర్యటన నిమిత్తం కావాల్సిన అన్ని ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్టపతి రెండు రోజుల పర్యటనను దష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపం లేకుండా, పూర్తిస్థాయిలో, సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు ఈవో సూచించారు. ఈ సమావేశంలో ఎస్వీబీసీ సీఈఓ ఫణికుమార్ నాయుడు, సిఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ పాల్గొన్నారు.

న్యూయార్క్ నగర మేయర్‌కు వామపక్షాల అభినందనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అమెరికా దేశం న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్ట్ భావాలు కలిగిన డెమోక్రటిక్ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానికి సిపిఎం, సిపిఐ శ్రేణులు అభినందనలు తెలిపారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసిస్తానని ప్రగల్భాలు పలికిన ట్రంప్ కేంద్రంలో సోషలిస్ట్ భావాలు కలిగిన వ్యక్తి గెలవడం ప్రపంచ ప్రజలకు శుభపరిణామం అన్నారు. జోహ్రాన్ మమ్దానికి ఓట్లు వేయకూడదని న్యూయార్క్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, నగరాభివృద్ధికి నిధులు ఇవ్వనని బెదిరించినా లెక్క చేయకుండా ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఓటర్లు ఔనత్యాన్ని చాటారన్నారు. ప్రపంచ యుద్ధాలకు కారణమవుతున్న ట్రంప్ విధానాలకు ఈ పరిణామం చెక్ పెట్టినట్లయ్యిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సోషలిజమే సరైన మార్గమన్నారు. అమెరికా యువత వామపక్ష భావాల వైపు, సోషలిజం వైపు ఆకర్షితులవుతున్న వైనాన్ని ఈ పరిణామం తెలియజేస్తుందన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ ట్రంప్ భజన మాని దేశ సౌభ్రాతృత్వాన్ని, అలీన విధానానికి కట్టుబడి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నేతలు టి సుబ్రహ్మణ్యం, చిన్నం పెంచలయ్య, జయచంద్ర, వేణుగోపాల్, రాధాకష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, సాయి లక్ష్మి, రాధాకష్ణ, లక్ష్మి , ఎన్ డి రవి, నరేంద్ర, రాజు,సుజాత, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, కె ఆర్ సుబ్రహ్మణ్యం, మోహన్ నాయుడు, ప్రసూన, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎన్నికల కమిషనర్

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ, తన భర్త, కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ ప్రకాశ్ సాహ్నీతో కలిసి గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. పరిశ్రమల అభివద్ధితో పాటు "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి సహకారం, ఉపాధి సష్టి , ప్రాంతీయ ఆర్థిక అభివద్ధిలో శ్రీసిటీ కీలక పాత్రను వివరించారు. ఈ పర్యటనలో భాగంగా అతిథులు శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్ప్టమ్, హంటర్ డగ్లస్ పరిశ్రమలను సందర్శించారు.

తిరుపతిలో కాంటినెంటల్ ప్రీమియం డ్రైవ్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ట్ర వ ౦ ౦ ఖ కాంటినెంటల్ ప్రీమియం డ్రైవ్ డీలర్‌షిప్‌ను తిరుపతిలో ప్రారంభించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ సమీర్‌గుప్తా తెలిపారు. తిరుపతి కృష్ణారెడ్డినగర్, ఆటోనగర్‌లలో ఉన్న కొత్త డీలర్‌షిప్ అత్యుత్తమ సేవా అనుభవాన్ని అందించేలా అధునాతన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టైర్ల అమ్మకాలు ఇంకా మార్పిడి, వీల్ అలైన్‌మెంట్, బ్యాలెన్సింగ్, నైట్రోజన్ ఫిల్లింగ్ వంటి టైర్లకు సంబంధించిన మరెన్నో పరిష్కారాలను కష్టమర్లు పొందాలని సూచించారు. మార్కెటింగ్ హెడ్ పల్లవి కపూర్ మాట్లాడుతూ తాము తిరుపతిలో కాంటినెంటల్ ప్రీమియం డ్రైవ్ అనుభవాన్ని అందించడానికి సూపర్ టైర్‌తో భాగస్వామ్యం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

'బిఆర్'కు బిల్డప్ ఎక్కువ : కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు బిల్డప్ ఎక్కువ పని తక్కువ' అని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. గురువారం పద్మావతిపురంలోని కరుణాకర్‌రెడ్డి నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. బిఆర్ నాయుడి ఏడాది పాలన అసమర్థుని జీవన యాత్రలా అమోఘంగా ఉందన్నారు. బిఆర్ నాయుడుకు టిటిడిపై కనీస పరిజ్ఞానం లేదన్నారు. వైకుంఠ ఏకాదశి టికెట్ల జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు చనిపోయారని, 54మంది గాయాలపాలయ్యారని, అది ఖచ్చితంగా ప్రణాళిక లోపమేనన్నారు. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తామని చెప్పి, తమ హయాంలో గొప్పగా చేశామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. అన్నదానంలో వడ చేర్చి డీజే సౌండ్‌కు మించి ప్రచారం చేశారన్నారు. అయితే వడ భక్తులకు సక్రమంగా అందడం లేదన్నారు. వేదిక్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌ను తొలగించే అధికారం పాలకమండలికి లేదన్నారు. టిటిడిలో డిప్యూటీ ఈవోలు బదిలీ అని చెప్పి, ఇపుడు మౌనంగా ఎందుకు ఉన్నారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు ఆంజనేయులు, నల్లాని బాబు పాల్గొన్నారు.

అంధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ టీటీడీ పాలకమండలి అధ్యక్షులుగా బిఆర్ నాయుడు నియమితులై సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి శివ జ్యోతి నగర్ లోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో గురువారం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికష్ణ. తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఉట్ల సురేంద్ర నాయుడు మాట్లాడుతూ బి ఆర్ నాయుడు పాలకమండలి అధ్యక్షులు అయిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ, ఏఐ పద్ధతిలో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడం, ప్రసాద నాణ్యత పెంచడం, దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట రాజధానిలలో, శ్రీవారి ఆలయాలు నిర్మించడం, రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కాలనీలలో దాదాపు 500 దేవాలయాలు నిర్మించడం, దీంతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామి పాదాల చెంత గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ముంతాజ్ హెూటల్ స్థలాన్ని వెనక్కి తీసుకొని వెంకటేశ్వర స్వామి పవిత్రత దెబ్బతీయకుండా వారు తీసుకున్న నిర్ణయం అద్భుతమైనది అమోఘమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎం శ్రీధర్, ధనుంజయ, జగ్గా శ్రీరాములు, సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయండి : ఎంపీడీవో

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని ఎంపీడీవో మధుసూదన్‌రావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు స్థానికీకరణ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో సామాజికాభివృద్ధి సాధించినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో వాణి, నారాయణ, జలజాక్షి, గోపి, మోహన్, భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చేతులు శుభ్రం.. జీవితం సురక్షితం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్.ఎస్.ఎస్ యూనిటు సంయుక్తంగా తుమ్మలగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం హ్యాండ్‌వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. సుజాత, డా. నీరజలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించి ముఖ్యంగా చేతులు సరిగ్గా కడుక్కోవడం ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు నిర్మల, శ్రీ గోపీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

రచ్చ బండ కార్యక్రమం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ : బుచ్చినాయుడు కండ్రిగ మండలం వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు వైయస్సార్సీపీ మండల అధ్యక్షుడు కె.మణి నాయుడు, నాయకులు క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ కండ్రిగ పంచాయతీలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ ఉప అధ్యక్షుడు ప్రసాద్ పాల్, సర్పంచ్ యనమల కోటమ్మ, రాజయ్య, దుర్గయ్య చిన్ని కృష్ణ, పుట్టయ్య లక్ష్మీ నారయణ, రవి, అయ్యప్ప, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలం, కొండాపురంలో గురువారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల అధ్యక్షులు ఏసురు సుధాకర్ నాయుడు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మేరిగ మురళీధర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని, దీంతో పేదలకు వైద్య విద్య దూరమవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం, కాశీపురం, జంగ్రపేట గ్రామాల నుంచి అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్‌ఈసీ సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి, మండల సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యూరియా, ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు రైతు సేవా కేంద్రంలో గురువారం తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు రైతులకు యూరియా కార్డులను, యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సుమారు రెండు లక్షల 50 వేల ఎకరాలు వరి పంట సాగు అవుతుందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులను యూరియా కార్డుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దీప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు మండలంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 10 మంది లబ్ధిదారులకు రూ.13.12 లక్షలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ పేరం నాగరాజు నాయుడు, రంగినేని చెంచయ్య నాయుడు, మహేష్ రెడ్డి, రాయపనేని, మనోహర్ నాయుడు, భూపతి నాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ పనులకు వెళ్లొద్దు

- వ్యవసాయ శాఖ అధికారి షణ్ముగం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి షణ్ముగంలు హెచ్చరించారు. గురువారం కాళంగి నదిలో నీటి ప్రవాహం ఎక్కువ మోతాదులో విడుదల చేయడం జరిగిందని షణ్ముగం తెలిపారు. కావున కాళంగి నది పరివాహక ప్రాంతాల రైతులు అప్రమత్తంగా ఉండాలని, కాటూరు గోవిందప్ప నాయుడు కండ్రిగ పరిసరాల్లో వ్యవసాయ పనులకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువ అయిన ఎడల, నది పరివాహ ప్రాంత ప్రజలు బివిఎన్ కండ్రిగ, పూనేపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలాలని తెలిపారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి - వాకాడు: విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు డిప్యూటీ డిఇఓ సనత్ వాకాడు మండల కేంద్రంలోని ఎస్.ఎ.ఎల్.సి.ఈ.ఎఫ్ గవర్నమెంట్ హై స్కూల్‌ను తనిఖీ చేశారు. రానున్న పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల స్థితిగతులపై, బోధన తీరును విద్యార్థులతో చర్చించారు. అనంతరం నూతన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ నాణ్యమైన విద్యను బోధించాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని గదులను పరిశీలించారు. పాఠశాలకు రావలసిన మెయింటెనెన్స్ అలెవెన్స్, స్టేషనరీ బిల్స్ రావడం లేదని ప్రధానోపాధ్యాయులు విన్నవించగా, ఎంఈఓను సమస్య పరిష్కరించమని ఆదేశించారు.

మిని అంగన్వాడి కార్యకర్తలకు అప్‌గ్రేడ్ పత్రాలు అందచేత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మిని అంగన్వాడి కార్యకర్తలను మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పుత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బీడీ కాలనీకి చెందిన ఏ.అన్నపూర్ణ, మంచినీళ్ల గుంట ప్రాంతానికి చెందిన పి.నీరజ, ద్వారకానగర్‌కు చెందిన టి.సుమతి, వడమాలపేట మండలం, బాలినాయుడు కండ్రిగకు చెందిన బి.పూర్ణ, అప్పలాయగుంట, వడ్డేపల్లికి చెందిన వి.రాజేశ్వరి, వడమాల, వడ్డిపల్లికి చెందిన బి.డిల్లెమ్మలకు ఎమ్మెల్యే భాను ప్రకాష్ అప్ గ్రేడ్ ఉత్తర్వు పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ సంధ్య, అంగన్వాడి యూనియన్ లీడర్స్ విజయ కుమారి, ముని కుమారి పాల్గొన్నారు.

గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నాం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శాప్ చైర్మన్ రవి నాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ ప్రదేశ్‌గా ఉన్న పేరును గంజాయికి కేంద్రంగా గత వైసిపి ప్రభుత్వం చేసిందని, కూటమి ప్రభుత్వం గంజాయి నుండి యువతను కాపాడడానికి ఈగల్ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని శాప్ చైర్మన్ రవినాయుడు స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను టార్గెట్ చేసుకొని గంజాయి విక్రయిస్తూ దొరికిపోయిన పులగం కొండారెడ్డిని విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించి రాష్ట్ర ప్రజలకు వైసీపీ నాయకులు ఏమి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కొండారెడ్డిని వైసీపీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తుందని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్, టిఎన్ఎస్ఎఫ్ ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు వెంకటేష్ నాయుడు, వుమెన్ వింగ్ అధ్యక్షురాలు కుసుమ స్వరాజ్, తెలుగు యువత నాయకులు తోట వాసు, శ్రీనుయాదవ్, రఫీ, లోకేష్ పాల్గొన్నారు.

23న వార్షిక సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈనెల 23వ తేదీ తిరుపతి కరుణీగర్ అభ్యుదయ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని తిరుపతి నగర పరిధిలోని నరసింహతీర్థం మార్గంలోని ఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు సీతాపతి పిళ్ళై తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన 30 సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం కార్యదర్శి రమణన్, కోశాధికారి చంద్రశేఖర్, రవిశంకర్, సోమ సుందరం, తులసిరాం పిళ్ళై పాల్గొన్నారు.

వేద పండితుల భర్తీలో.. స్థానికులకు అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టీటీడీ వేద పండితుల పోస్టుల భర్తీని చేయాలని నోటిఫికేషను ఇచ్చిందని, టీటీడీ విద్యాసంస్థల ద్వారా పట్టా పొంది, స్థానికంగా ఉన్న వారికి అవకాశాలు కల్పించాలని రాజేష్ కుమార్ టిటిడికి విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 700 పోస్టుల నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, స్థానికంగా ఉన్న 60 మందికి ఈ భర్తీలో అవకాశాలు కల్పిస్తే కొరత ఉన్న ఆలయాలలో వేద పారాయణం చేస్తూ శ్రీవారి సేవ చేసుకునే అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. స్థానికేతరులకు అవకాశాలు కల్పిస్తే వారి స్వస్థలాలకు బదిలీ చేయించుకొని వెళ్లే అవకాశాలు ఉన్నాయని, వీటన్నింటినీ టిటిడి పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ



వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడును సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం ఉదయం బుచ్చినాయుడు కండ్రిగ తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా, ఎం.జ్యోతి సుధాకర్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సొసైటీ మార్కెట్ ఛైర్మన్ భాస్కర్ యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ, టీడీపీ అధిష్టానానికి, డిప్యూటీ సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం మార్కెట్ వ్యవస్థను పారదర్శకంగా, సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. టీడీపీ మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ టీడీపీ నాయకులకు, సత్యవేడు శంకర్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలియచేశారు. అనంతరం నూతన ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, కమిటీ సభ్యులు, శ్యామలమ్మ, మాధవి, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

తహశీల్దారుకు శోభన్‌బాబు వినతి

ప్రజాశక్తి - నాయుడుపేట: ప్రజాసత్తా అధ్వర్యంలో వ్యవసాయ పొలాల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతాలను అరికట్టాలని కోరుతూ గురువారం తిరుపతి జిల్లా, పెళ్ళకూరు మండల తహశీల్దార్ సి.హెచ్ హరికృష్ణకు ప్రజాసత్తా వ్యవస్థాపక అధ్యక్షులు పులగర శోభనబాబు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో గత ప్రభుత్వంలో వ్యవసాయ పొలాలు రీసర్వే చేసి, పాసుపుస్తకాలు ఇచ్చినారని తెలిపారు. అప్పట్లో రీసర్వేలో నమోదు కాని పొలాలకు ఎల్ పి నెంబర్లు లేక, అడంగల్,1 బి లు ఆన్లైన్లో రాక, రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందుటకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సాగుబడిలో ఉన్న వ్యవసాయ పొలాలకు అడంగల్‌లో గ్రామ కంఠం, గ్రామనత్తం అని వస్తున్నందున రిజిస్ట్రేషన్లు కాకుండా, పాసుపుస్తకాలు రాని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పరిరక్షించాలని కోరారు. తమ వినతి పత్రం రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని తహశీల్దార్‌ని కోరారు.

డిజిటల్ గవర్నెన్స్ బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌తో డిజిటల్ గవర్నెన్స్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి శుక్రవారం లేదా సెలవు దినంగా ఉన్న సందర్భంలో ప్రజల వద్దకు వెళ్లి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్ ఫామ్ (9552300009) ఫోన్ నెంబర్ పై అవగాహన కల్పిస్తూ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జివి నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్ ఫామ్ ద్వారా 709 ప్రజా సేవలను ఇంటి వద్దనుండే ప్రజలు పొందేలా రూపొందించబడిందన్నారు. ఈ సేవలు ఎలా ఉపయోగించుకోవాలో సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఒక సేవను ఉపయోగించుకునేలా తగిన సహాయ సహకారాలు ప్రజలకు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ గవర్నెన్స్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఈ ప్రచార ప్రక్రియ జరుగుతుందని, దీనిని ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రచార, అవగాహన కార్యక్రమాలను పర్యవేక్షిస్తారన్నారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం సురేంద్ర రెడ్డి ఎంపిక

నీలం సురేంద్ర రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -కోట : కోట మండలం, విద్యానగర్, కొత్తపాలెం, శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ నీలం సురేంద్ర రెడ్డిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కమిటీ సభ్యులును ఘనంగా సన్మానించారు. హ్యూమెన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం సురేంద్ర రెడ్డి, చైర్మన్‌గా జిలానీ బాష, రాష్ట్ర అధ్యక్షులుగా చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మురారి మధు తదితరులును ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కోట తహశీల్దార్ కే.జే జే రావు, కోట ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్, చిల్లకూరు తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ పవన్ కుమార్‌లు హాజరయ్యారు. ఎంపికైన వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన నీలం సురేంద్ర రెడ్డిని కోట, చిల్లకూరు తహశీల్దార్‌లు, ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్‌లు సన్మానించారు.

గో మూత్రంతో తెలుగు తమ్ముళ్ల శుద్ధి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ దేవస్థానమైన అర్ధనారీశ్వరాలయాన్ని వైసీపీ నేతలు అపవిత్రం చేశారంటూ తెలుగు తమ్ముళ్లు మండిపడ్డారు. అర్ధనారీశ్వరాలయ ప్రాంగణాన్ని గురువారం గోమూత్రంతో శుద్ధి చేశారు. వాస్తవాలు దాచి అవాకులు, చవాకులు పేలడం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి అలవాటేనని విమర్శించారు. ఇసుకను మీరు దోచుకుని నింద మాపై వేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన అర్ధనారీశ్వరాలయాన్ని తాను నిర్మించాలని చెప్పడం మాజీ ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. నిజాయితీగా పని చేస్తున్న ఈవో పై ఆరోపణలు చేయడం తగదన్నారు.

చెంగల్ రాయులు మృతికి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం, ఓబిఆర్ కండ్రిగ, ఏఏ డబ్ల్యూ దళితవాడకు చెందిన టీడీపీ నాయకుడు గురవయ్య సోదరుడు చెంగల్ రాయులు అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఘటనా స్థలానికి చేరుకొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పంచాయతీలు ఆర్థిక వనరులు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - సత్యవేడు: ప్రతి పంచాయతీలోనూ ఆర్థిక వనరులను గుర్తించి పెంపొందించుకోవాలని ఎంపీపీ ప్రతిమ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి సూచిక, పరివర్తన వ్యాప్తిపై ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థలో ప్రభుత్వం సంస్థాగత మార్పులు తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ అనుమతులు లేని ఇండ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం వీడాలన్నారు. ఇంటి పన్ను వసూలు నూటికి నూరు శాతం వసూలు చేయాలన్నారు. మండలంలోని పాఠశాలల స్థితిగతులను, అవసరాలను ఎంఈఓ రవి వివరించారు. రాజగోపాలపురం సర్పంచ్ మధురాజు మాట్లాడుతూ జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జ్యోతి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారడంతో ఇక్కడి నుంచి బదిలీ చేయాలని మండల విద్యాశాఖ అధికారికి విన్నవించుకున్నారు. దీనిపై ఎంఈఓ రవి స్పందిస్తూ ఈ అంశంపై పుత్తూరు డివైఈవో విచారణ పూర్తయిందన్నారు. నివేదిక ఆధారంగా ఆర్జెడి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

నూతన రెక్టార్‌ను కలిసిన నారాయణ గౌడ్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వియు యూనివర్సిటీ రెక్టార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య సిహెచ్ అప్పారావును ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నారాయణ గౌడ్ మాట్లాడుతూ స్నేహశీలి, మృదుస్వభావి, చిరునవ్వుతో పలకరించే గొప్ప విద్యావేత్త గతంలో డిఓఏ డైరెక్టర్ గా, సిడిసి డీన్‌గా,15 నెలలు ఇన్చార్జి విసిగా వర్సిటీలో సేవలు అందించారన్నారు. పరిశోధక విద్యార్థులకు 5000 రూపాయలు ఫెలోషిప్ కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, బాలమురళి గౌడ్, గంగాధర్, లోకేష్, శివ, గిరి, కాలేషా, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన అంతర కళాశాలల గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో పాల్గొని ఓవరాల్ ఛాంపియన్షిప్, నగదు బహుమతి రూ. 30,000, అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్షిప్, నగదు బహుమతి రూ.30,000, అథ్లెటిక్స్ వ్యక్తిగత ఛాంపియన్షిప్, నగదు బహుమతి రూ 3,000 అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ 3 విభాగాల్లో విద్యార్థినులు ఛాంపియన్షిప్ సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఇన్చార్జి) విభాగాధిపతి భారతి, సైకాలజీ విభాగాధిపతిలు పాల్గొన్నారు.

సహాయక చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, కేవీబీపురం మండలం, ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు నీటిమునిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.మహేష్ మాట్లాడుతూ నీట మునిగిన పంట పొలాలు రైతులను ఆదుకోవాలని, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు వెంటనే స్పందించి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని కోరారు. గ్రామాల్లో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సూచించారు. నీటిమునిగిన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు తీసుకుని అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని కోరారు.

ప్రజా సమస్యలకు సరైన పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - సత్యవేడు: ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు యథార్థంగా ఉపయోగపడాలి అని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు అభిప్రాయపడ్డారు. వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేస్తున్నా, వాటిపై తక్షణ స్పందన ఉండకపోవడం కొందరిలో అసంతృప్తిని కలిగిస్తోందన్నారు. అర్జీలను స్వీకరించడమే కాక, విచారణ జరిపి, పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు మాజీ ఎంపీటీసీ బండారు మోహన్ బాబు, సత్యవేడు టీడీపీ బీసీ సెల్ నాయకుడు, ఎపిడిఎఎస్ఎస్ కో కన్వినర్ జె శివానందంలు పాల్గొన్నారు.

బండి నరసింహరెడ్డి మృతి బాధాకరం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలపరిధిలోని గంగుడుపల్లికి చెందిన టిడిపి నాయకుడు వాసు తండ్రి బండి నరసింహరెడ్డి(76) మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని నరసింహరెడ్డి పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : నాని

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి నియోజవర్గాన్ని సమస్యల రహిత నియోజవర్గంగా తీర్చడమే ప్రథమ బాధ్యత అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వినతులపై సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జరగనుంది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ ఈ కార్యక్రమం జరగనుంది. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్‌కార్డు జతపరచి, ఫోన్ నంబర్లు పొందుపరచాలని సూచించారు.

అమ్మ చెరువు వరద ఉధృతి

ప్రజాశక్తి - పాకాల: పాకాల మండలంలో గురువారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాకాల అమ్మ చెరువు వరద ఉధృతి.పెరిగింది. దీంతో సూరినీని వారి పల్లి వద్ద రోడ్డు పై నీటి ప్రవాహం వల్ల మద్దనాయన పల్లి మార్గంలోని సుమారు 10 గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే పాకాల దామలచెరువు మధ్య రైల్వే వంతెన వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరద ఉధతి కనిపిస్తోంది. దామలచెరువు ,పుంగనూరు మార్గంలో ప్రయాణించే వాహనాలు, బస్సులను పోలీసులు దగ్గరుండి పంపుతున్నారు. అలాగే వాహనాలను నియంత్రిస్తున్న పోలీసులు..ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ వర్ష సమాచారం తెలుసుకుంటూ ఎమ్మెల్యే పులివర్తి నానీ తగు సూచనలు ఇస్తున్నారు.

విజయవంతంగా శ్రీవారి సారె ట్రయల్ రన్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన నవంబరు 25న పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల నుండి వచ్చే శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ గురువారం విజయవంతంగా నిర్వహించారు. చెన్నారెడ్డి కాలనీలోని వినాయక స్వామివారి ఆలయం నుండి శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ మొదలైంది. అక్కడి నుండి ఏనుగుపై సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు.

వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ చేయండి

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్ : వెంకటగిరిని రెవిన్యూ డివిజన్‌గా చేయాలని నవజీవన్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కాలవపల్లి సహదేవయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తెలుగు గంగ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతమైన వెంకటగిరి అభివృద్ధికి రెవెన్యూ డివిజన్‌గా మార్పు చేయడం ఉపయోగకరమన్నారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఈ విషయమై కృషి చేయాలని కోరారు. వైసిపి నాయకుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కూడా ఈ విషయంలో ప్రయత్నం చేయాలని కోరినట్లు గుర్తు చేశారు. తిరుపతి జిల్లాలో మాంబట్టు, శ్రీసిటీ, మేనకూరు సెజ్‌తో పాటు ఇలగనూరు – ఏర్పడు మధ్య ప్రభుత్వ యంత్రాంగ సముదాయాన్ని ఏర్పాటు చేసేసట్లయితే మరింత అనుకూలమన్నారు. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైను పూర్తయితే వెంకటగిరి జంక్షన్‌గా మారి రైళ్ల రాకపోకలకు మరింత అనుకూలత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సంస్థల ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గూడూరు మండల పరిధిలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ తిరుపతయ్య తెలిపిన వివరాల మేరకు మండలంలోని గొల్లపల్లికి చెందిన ఓ నిమ్మతోటలో సుమారు 40 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి నిమ్మచెట్టుకు లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించామన్నారు. మృతదేహం స్థితినిబట్టి ఐదు రోజుల క్రితం మృతిచెందివుండ వచ్చునని భావిస్తున్నామన్నారు. బులుగు గళ్లచొక్కా ధరించి వున్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసునమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఐటీసీ గోడౌన్‌లో షార్ట్ సర్క్యూట్.. చెలరేగిన మంటలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు, కాపు వీధిలోని ఐటీసీ కంపెనీ గోదాములో గురువారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి గోదామంతా ఆవహించాయి. మంటల్లో చాక్లెట్లు, సిగరెట్లు, గోధుమపిండి తదితర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారమందుకున్న పుత్తూరు అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేర ఆస్తినష్టం జరిగిందని ఐటీసీ డీలర్ రాఘవ గుప్తా తెలిపారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

వాచ్మెన్ సస్పెన్షన్.. రిమాండ్‌కు తరలింపు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి, చెన్నారెడ్డి కాలనీలోని సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్ వాచ్మెన్ కె.హరిగోపాల్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ.శ్యాంసుందర్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ వాచ్మెన్‌గా పనిచేస్తున్న హరి గోపాల్ విద్యార్థులకు బ్లూ ఫిల్మ్‌లు చూపిస్తూ, అభ్యంతరంగా ప్రవర్తించిన విషయం విదితమే. ఈ విషయం వెల్లడి కావడంతో జిల్లా అధికారులు స్పందించారు. అతన్ని ఉద్యోగం నుండి సస్పెండ్ చేస్తూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వాచ్మెన్ పై ఎస్సీ, ఎస్టీ పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముని శంకర్ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడడంతో ఆయనపై శాఖ పరమైన విచారణకు ఆదేశించారు. వాచ్మెన్ హరిగోపాలను విధుల నుంచి శాశ్వతంగా తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా అధికారులు వెల్లడించారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి



ప్రజాశక్తి - చంద్రగిరి: తొండవాడ సర్కిల్ పరిధిలో వారం రోజుల ముందు వర్షంలో తడుస్తూ రోడ్డుపక్కన పడుకుని ఉన్న వ్యక్తిని స్థానికులు గమనించి 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆ వ్యక్తికి సుమారు 60 సంవత్సరాలు ఉంటుంది. ఆ వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు చంద్రగిరి పోలీస్‌లు తెలియజేసారు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే 9440796760, 6305024261 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

కోడలి కర్కశం.. అత్త మృతదేహం అడ్డగింత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఆధునిక ప్రపంచంలో బంధాలు, బాంధవ్యాలు మసకబారుతున్న రోజుల్లో మానవత్వం జాడ యాడా కానరాని పరిస్థితి కనిపిస్తోంది. అమ్మ లాంటి అత్త మృతదేహాన్ని ఇంట్లోకి రానివ్వకుండా కర్కశంగా వ్యవహరించిందో కోడలు. మానవత్వాన్ని మంటగలిపే ఈ సంఘటన గురువారం పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని సినిమా వీధిలో నివాసం ఉంటున్న సురేష్ తల్లి రమాదేవి గురువారం మృతి చెందారు. సురేష్ భార్యకు, అత్తతో మనస్పర్ధలు ఉండడంతో మృతదేహాన్ని ఇంటిలోకి రానివ్వలేదు. భర్త భార్యను ఎంత వేడుకున్నా కనికరించకపోవడంతో సురేష్ కన్నీటి పర్యంతమవడాన్ని చూసి స్థానికులు ఆ దృశ్యాలను సెల్ ఫోన్‌లో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు కోడలికి కౌన్సిలింగ్ ఇచ్చి అత్త మృతదేహాన్ని లోనికి అనుమతించేలా ఒప్పించగలిగారు.

అనుమానాస్పదంగా వ్యక్తి దారుణహత్య

ప్రజాశక్తి - రేణిగుంట: మండలంలోని గాజులమండ్యం పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీలో గురువారం ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో హత్యకు గురైన సంఘటనను స్థానికులు గుర్తించారు. పాత ఈనాడు కార్యాలయం వెనుక వైపు కట్టడం ఆగిపోయి ఉన్న ఓ భవనంలో ఓ వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. నోరు, కాళ్లు, చేతులు కట్టేసి, బ్లూకవర్లో చుట్టి కట్టేసి పాత బిల్డింగ్‌లోని సంపులో పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రాథమిక విచారణలో పోలీసులు హత్యగా భావిస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నారు. డిఎస్‌పి శ్రీనివాసరావు మాట్లాడుతూ 24 గంటల్లో హత్యకు గల కారణాలు తెలుసుకుంటామని, హంతకులను పట్టుకుంటామని తెలిపారు.

'సత్యమేవ జయతే' బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతిలో నూతనంగా ప్రారంభమవుతున్న "సత్యమేవ జయతే" యూట్యూబ్ ఛానల్ బ్రోచర్‌ను తుడా చైర్మన్, తితిదే ఎక్స్‌అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ సజనాత్మకతను ప్రపంచానికి చూపించడానికి యూట్యూబ్ ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తోంది. సామాజిక సమస్యలపై అవగాహన పెంపుతో పాటు, ఎన్నికలు, రాజకీయాలు, దేశాభివద్ధి వంటి అంశాలపై చైతన్యం సష్టించడంలో ఇలాంటి వేదికలు కీలకంగా మారుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే యూట్యూబ్ ఛానల్ స్థాపకులు శ్యామ్, ధనంజయ, పవన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :: TIRUPATI
I.A.No.71 OF 2025,
O.S.No.512 OF 2016

S.Srikanth Reddy & 2 others ...Petitioners/Proposed Parties
Vs
1. P.Kesavulu ...Respondent/Plaintiff
2. S.Vasanthamma.
3. S.Chandrasekhar ...Respondents/Defendants

I.A. NOTICE TO THE RESPONDENT No.3

To,
3. S.Chandrasekhar,
S/o S.Eswaraiah,
D.No.5/A, Jayana Nagar,
Bairagipatteda, Tirupati,

Please take notice in the I.A. No.71/2025 in O.S.No.512/2016, it is posted to 21.11.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 21.11.2025

M.VANI,
P.MURALIKRISHNAREDDY,
Advocates, Tirupati.

IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :: TIRUPATI
I.A.No.405 OF 2025
O.S.No.512 OF 2016

S.Vasanthamma ...Petitioner/Defendant No.1
Vs
1. S.Kesavulu ...Respondent/Plaintiff
2. S.Chandrasekhar ...Respondent/Defendant No.2

I.A. NOTICE TO THE RESPONDENT No.2

To
2. S.Chandrasekhar,
S/o S.Eswaraiah,
D.No.5/A, Jayana Nagar,
Bairagipatteda, Tirupati,

Please take notice in the I.A. No.405/2025 in O.S.No.512/2016, it is posted to 21.11.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 21.11.2025

M.VANI,
P.MURALIKRISHNAREDDY,
Advocates, Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) :: TIRUPATI
S.O.P.NO. 12 OF 2024

Smt. Korivi Dakshayani w/o Korivi Sridhar, Hindu aged about 48 years House wife, residing at Door No.8-185, Plot No. 40, New Balaji Colony, Tirupati Town and urban mandal ...Petitioner
V/s
The State Bank of Indian, Bhaskar Rao Nagar Branch, secunderabad and 2 others ...Respondents

NOTICE TO THE RESPONDENT NO.2

R2) Union Bank of India, Balaji Nagar Branch, Tirupati Rep. by its Manager

To notice is hereby given that the above named petitioner has filed a petition seeking the grant succession certificate. The respondents 2 having any objection to the issuance of the said succession certificate in favour of the petitioner are hereby required to appear before this Hon'ble court in person or through an advocate on **24-11-2025** at 10.30 am. In default of your appearance on the day before mention the S.O.P will be herd and determined in your absence

("By order of the Court")
S.VINUTHA
ADVOCATE TIRUPATI Cell: 9849047416